# శివుడు తాండవము చేయునమ్మ

రాగం: శ్రీ

తాళం: ఏక తాళం (4)

**పల్లవి:**

శివుడు తాండవము చేయునమ్మ, కైలాసగిరిలో |
శివుడు తాండవము చేయునమ్మ || } -2

**అనుపల్లవి:**

శివుడు తాండవము చేయును నిత్యము |-----2
అవిరళముగ జగదాంబ ముందర ||
|| శివుడు ||

**చరణం 1:**

భారతి వీణచే శృతి పలుక, లయ తప్పకుండ |
బ్రహ్మదేవుడే తాళము వేయ || } -2
సారస గతులను సప్త తాళముల |-----2
భావము పుట్టగ ప్రదోష వేళల ||
|| శివుడు ||

**చరణం 2:**

దేవేంద్రుడె మురళి పూరింప, నారాయణమూర్తి |
మురియుచు మద్దెల వాయింప || } -2
ధిమిత ధిమిత తద్ధిమి ధ్ధిమి అనుచు |-----2
భరత శాస్త్రమున పలికిన రీతిగ ||
|| శివుడు ||